ChimataMusic.com
Patha Patala Parnasala

# సడి సేయకో గాలి.. సడి సేయబోకే

చిత్రం: రాజమకుటం (1961)

పాడినవారు: లీల

సంగీతం: మాస్టర్ వేణు

గీత రచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి

---

పల్లవి:

ఊ.. ఊ ఊ ఊ ఊఊ.. ఊ ఊ ఊ ఊ

సడి సేయకో గాలి.. సడి సేయబోకే

సడి సేయకో గాలి.. సడి సేయబోకే

బడలి ఒడిలో రాజు పవళించేనే

సడి సేయకే..

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

రత్న పీఠిక లేని రారాజు నా స్వామి

మణి కిరీటము లేని మహరాజు గాకేమి

చిలిపి పరుగుల మాని కొలిచి పోరాదే

సడి సేయకే..

చరణం 2:

ఏటి గలగలలకే ఎగసి లేచేనే

ఆకు కదలికలకే అదరి చూసేనే

నిదుర చెదరిందంటే నేనూరుకోనే

సడి సేయకే..

చరణం 3:

పండు వెన్నెలనడిగి పాన్పు తేరాదే

నీడ మబ్బుల దాగు నిదుర తెరాదే

విరుల వీవెన బూని విసిరి పోరాదే

సడి సేయకో గాలి.. సడి సేయబోకే

సడి సేయకో గాలి.. సడి సేయబోకే

బడలి ఒడిలో రాజు పవళించేనే

సడి సేయకో గాలి..

ఆ ఆఆఅఆ ఆఆ.. ఊ ఊఊఊ ఊ.. ఊఊ ఊ

ChimataMusic.com
Patha Patala Parnasala